'డిజిటల్'తో మెరుగైన విద్య

ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతుల దినోత్సవం

ఉప్పునుంతల, జూన్ 18 : బడిబాటలో భాగంగా మండలకేంద్రంలోని స్థానిక బాలుర ప్రాథమిక పాఠశాలలో మంగళవారం డిజిటల్ తరగతుల దినోత్సవాన్ని హెచ్ఎం లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టర్ బిగ్ స్క్రీన్‌పై డిజిటల్ తరగతులు విద్యార్థులకు ఏవిధంగా ఉపయోగపడతాయో టీచరర్ వెంకటేశ్ వివరించారు. నూతన పాఠ్యపుస్తకాలపై ప్రతి పాఠ్యాంశానికి సంబంధించిన క్యూఆర్ కోడ్‌లను ముద్రించామని, వాటిని ఉపయోగించి మొబైల్ లేదా ప్రొజెక్టర్‌పై డిజిటల్ పాఠాలను ఏ విధంలో చూడాలో క్షుణ్ణంగా వివరించారు. మెరుగైన ఫలితాలు సాధించడం కోసం, డిజిటల్ పరికరాలతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

కొండనాగులలో సరుకులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

బల్మూరు, జూన్ 18 : గ్రామాల్లోని పేదల అభివృద్ధి కోసం పలు స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని ఎంపీపీ అరుణ అన్నారు. మంగళవారం మండలంలోని కొండనాగులలో గామా ఫౌండేషన్ మండల కోర్డినేటర్ అంజి ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరూ సంస్థ నుంచి సభ్యత్వం పొందాలన్నారు. వారికి ప్రతి నెలా సంస్థ నుంచి నిత్యావసర సరుకులు అందిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గామ ట్రస్ట్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, నగేశ్, అశోక్, శ్రీనివాసులు, సాయి, కొండల్, యాదగిరి, మశన్న, సైదులు, సహదేవు, జహంగీర్, విజయ్ తదితరులున్నారు.

20న చెన్నకేశవస్వామి కల్యాణం

కొలువుదీరిన చెన్నకేశవస్వామి.

కోడేరు, జూన్ 18 : మండలంలోని రాజాపూర్‌లో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 20న స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు అర్చకులు భాస్కరశర్మ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన రిటైర్డు తాసీల్దార్ కేపీ బాలస్వామి శారద దంపతుల చేతుల మీదుగా స్వామి వారికి నూతన ఆభరణాల అలంకరణ, కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

బియ్యంతో పట్టుబడిన ఆటో

బిజినేపల్లి, జూన్ 18 : మండలంలోని మంగనూర్‌లో ప్రజాపంపిణీ వ్యవస్థకు సంబంధించిన రేషన్‌బియ్యం మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకున్నారని డీటీ ఎన్‌ఫోర్‌మెంట్ అధికారి రామ్మోహన్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డెమాన్ గ్రామానికి చెందిన బాలు మంగనూర్‌కు చెందిన పోషన్నలు మంగనూర్‌లో ప్రజలవద్ద రూ.12 లకు రేషన్‌బియ్యం సేకరించారన్నారు. సుమారు 10 బ్యాగులు రేషన్ బియ్యాన్ని సేకరించి తీసుకెళ్తుండగా పట్టుకున్నారని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

పేదవిద్యార్థిని విద్యకు తోడ్పాటు

కల్వకుర్తి రూరల్, జూన్ 18 : మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన పేద విద్యార్థిని అక్షిత ఇంటర్ విద్యకు తెలంగాణ రాష్ట్ర మిషన్‌భగీరథ మాజీ వైస్‌చైర్మన్ తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ తోడ్పాటునందించారు. మార్చాలకు చెందిన నాగమణి ఆర్థిక ఇబ్బందులతో తన కుమార్తె అక్షితకు ఇంటర్ విద్యను చదివించలేకపోతుండడంతో గ్రామ బీఆర్ఎస్ నాయకులు జెడ్పీటీసీ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి అక్షిత ఇంటర్ విద్యను హైదరాబాద్‌లోని కృష్ణవేణి కళాశాల యాజమాన్యంతో మాట్లాడి చేర్పించాడు. ఈ సందర్భంగా తను వెంకటేశ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మల్లేశ్, తిరుపతి, కృష్ణ, రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఉద్యోగ అవకాశం

★NBFC కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం 15K నుండి 20K వరకు ఇవ్వబడును. సం.ప్ర. 8660148086, 9590125555.
NT-MBNR

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డాక్యుమెంట్ పోయినది

నేను అనగా MD. Razzak S/o Mahammad Khaja Moinoddin, గ్రా॥&మం॥ నాగర్‌కర్నూల్, నాగర్‌కర్నూల్ జిల్లా, వృత్తి: వ్యాపారము, తేది: 20-05-2024 రోజు నాగర్‌కర్నూల్ RTC బస్సులో హైదరాబాద్ ప్రయాణం చేయు సమయంలో లింక్ డాక్యుమెంట్లు కలిగి ఉన్నటువంటి నా యొక్క బ్యాగు బస్సులో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నంబరుకు సంప్రదించి తెలియజేయగలరు. సెల్ నెం.7396810812. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3601/2018, SRO నాగర్‌కర్నూల్ సబ్ రిజిస్ట్రార్.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నేల రకాన్ని బట్టి పంట ఎంపిక..

నాగర్‌కర్నూల్ జిల్లాలో 80శాతం ఎర్ర దుబ్బ భూములు ఉండగా, మిగతా 20 శాతం నల్ల నేలలు, మధ్యస్థ నల్ల నేలలు ఉన్నాయి. నీటి సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో, చెరువుల కింద అన్ని రకాల నేలల్లో వరి పంటను విత్తుకునేందుకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారపు తేలికపాటి నేలల్లో కంది లేదా పెసర పంటను ఏక పంటగానూ లేదా అంతర్గత పంటగానూ సాగు చేసుకోవచ్చు. అంతర్ పంటగా కంది, పెసర పంటలను 1:6 నిష్పత్తిలో సాగు చేసుకోవచ్చు లేదా ఆముదం పంట లేదా పెసరతో కలిపి అంతర్ పంటగా కూడా సాగు చేసుకోవచ్చు. లోతట్టు ఎర్ర భూముల్లో ముందుగా పెసర లేదా మినుము వేసుకోవచ్చు. వాటితోపాటు వరినారు పెంచి వర్షాలు బాగా పడి ప్రాజెక్టులు, చెరువుల ద్వారా నీటి సదుపాయం కలిగి ఉన్నట్లయితే పెరస, మినుము దున్ని వరి నాట్లు పెట్టుకోవచ్చు. లేదా పెసర, మినుము నుంచి దిగుబడి పొందవచ్చు.

విత్తనాల కోసం సాగు చేస్తున్న రైతులు

యాజమాన్య పద్ధతులతోనే.. అధిక దిగుబడులు

నాగర్‌కర్నూల్, జూన్ 18 : వానకాలం పంటల సాగు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు సాగు యాజమాన్య పద్ధతులు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. నేలను బట్టి పంటల ఎంపిక ముఖ్యమని, నేలరకం ఆధారంగానే పంటలను ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ప్రస్తుతం వ్యవసాయం వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉండగా, ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదవుతుందని వాతావరణశాఖ సూచించడంతో అంతటా ఆశలు చిగురించాయి. ప్రస్తుతం పంటల కాలం ఆరంభమవుతున్నందున నియంత్రిత సాగు విధానంలో భాగంగా మేలైన పంటలు ఎంచుకొని సరైన సమయంలో విత్తుకోవాల్సిన అవసరమున్నది. నేల స్వభావం, విత్తే సమయం, నీటి లభ్యతను పరిగణలోకి తీసుకొని పంటలను ఎంపిక చేసుకోవాలి.

విత్తే సమయం ఆధారంగా పంట

సాగునీటి సౌకర్యం కలిగి అధిక పంటకాలం గల సన్న గింజ రకాలను విత్తుకోవాలనుకున్న రైతులు జూన్ 15వ తేదీలోపూ నారుమడి పోసుకోవాల్సి ఉంటుంది. స్వల్పకాలిక వరి రకాలను విత్తుకొనే రైతులు జూలై చివరి వరకు నారుమడి పోసుకోవచ్చు. వర్షాధార పంటలను తొలకరి వర్షాలు పడిన తర్వాత అంటే 60నుంచి 70మి.మీ వర్షపాతం పడిన తర్వాత విత్తుకోవాలి. పత్తి పంటను జూలై15 వరకు విత్తుకోవచ్చు. జూలై 20తర్వాత పత్తిని విత్తుకోవచ్చు. కంది, పెసర, మినుము, జొన్న పంటలను తొలకరి వర్షాలు పడిన తర్వాత నుంచి జూలై 15వరకు విత్తుకోవాలి. వేరుశనగను జూలై చివరి వరకు విత్తుకోవచ్చు. నియంత్రిత సాగు విధానంలో భాగంగా ప్రభుత్వం సూచించిన విధంగా సన్నగింజ వరిని ఎక్కువగా వేసుకోవాలి. కంది, పెసర, మినుము, పత్తి, ఆముదం పంటల విస్తీర్ణం పెంచుకోవాల్సిన అవసరం ఉన్నది. మొక్కజొన్న సాగును నియంత్రించాలి.

వర్షాధార పంటలను జూన్ చివరి వరకు విత్తుకోగలిగితే అధిక దిగుబడులు సాధించవచ్చు. వర్షాధార పంటలు పండించే ప్రాంతాల్ల నీటి కుంటలు ఉన్నట్లయితే భారీ వర్షం పడినపుడు నీటిని నిల్వ చేసుకొని వర్షం విరామ సమయంలో జీవతడి ఇచ్చి పంటలను రక్షించుకోవాలి.

భూముల స్వభావం యాజమాన్య పద్ధతులు..

ఎర్ర నేలల్లో ఇసుక మోతాదు ఉండడం వల్ల తేలిక స్వభావం కలిగి తేమ, పోషక పదార్థాలను నిలిపి ఉంచుకొనే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. ఈ సమస్యను అధిగమించడానికి దగ్గరలో అందుబాటులో ఉంటే బరువైన నల్ల రేగడి మట్టి లేదా చెరువుమట్టి వేసి కలియ దున్నినట్లైతే ఈ నేలల భౌతిక పరిస్థితి మెరుగు పర్చుకోవచ్చు. లేదా పశువుల ఎరువు, పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జీలుగను పెంచి కలియదున్నాలి. ఎర్ర గర పనేలల్లో లోతు దక్కి చేసుకోవడం ద్వారా తేమను నిలుపుకొనే శక్తి పెరగడంతో మంచి దిగుబడిని పొందవచ్చని పాలెం కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

విత్తనాలు వేస్తున్న రైతులు

నిమ్నకులాలకు ప్రాధాన్యం కల్పించాలి

నిరసన తెలుపుతున్న ఏజెన్సీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు

లింగాల, జూన్ 18 : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని అందించే ఏజెన్సీ నిర్వహణలో కుల వివక్ష తగదని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బంగారయ్య అన్నారు. మంగళవారం అంబట్‌పల్లి ప్రైమరీ స్కూల్ ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే మధ్యాహ్న భోజన పథకంలో కొన్నిచోట్ల కుల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. కుల వివక్షతను రూపుమాపడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలపై వివక్షత చూపడం.. దానికి కొందరు అండగా ఉండడం బాధాకరమన్నారు. అంబట్‌పల్లి ప్రైమరీ స్కూల్‌లో మిడ్ డే మీల్స్ చేసేందుకు ముందుకొచ్చిన ఎస్సీలకు పదేండ్లుగా అవకాశం కల్పించడం లేదన్నారు. ఏజెన్సీ నిర్వహణలో నిమ్న కులాలకు ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల నేతలు అపరంజమ్మ, చంద్రకళ, ఈశ్వరమ్మ, లక్ష్మీదేవమ్మ, శివమ్మ, చెన్నమ్మ, నర్సమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'నీట్' రద్దు చేయాలి

కల్వకుర్తి,జూన్ 18ఃదేశ వ్యాప్తంగా కొన్ని లక్షల మంది విద్యార్థుల భవిషత్తుపై నీలినీడలు కమ్మిన నీట్ పరీక్షను వెంటనే రద్దు చేసి, నీట్ పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్‌వీ కల్వకుర్తి మండల అధ్యక్షుడు దారమోని గణేశ్ డిమాండ్ చేశాడు.ఏరాష్ట్రంలో ఆరాష్ట్ర ప్రభుత్వమే రాష్ట్ర భాషలో నీట్ పరీక్ష నిర్వహించుకునే వెసులుబాటు అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.నీట్ పరీక్షలపైన, అవకతవకలపైన కేంద్రం ఎలాంటి వివరణ ఇవ్వకపోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు రోడ్డుపడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు.అసలు ఈ సంవత్సరం ప్రవేశ పరీక్ష ఉంటుందా.. కౌన్సిలింగ్ ఉంటుందా అనే అయోమయంలో విద్యార్థులు ఉన్నారని గణేశ్ ఆవేదన వ్యక్తం చేశాడు

ఉన్నత చదువుల కోసం కష్టపడాలి

తాడూరు, జూన్ 18 : ఉన్నత చదువుల కోసం కష్టపడి చదావాలని క్లాస్‌మెట్ క్లబ్ వ్యవస్థాపకుడు రాఘవేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని సిర్సవాడలో ఎంపీపీఎస్ పాఠశాలలోని విద్యార్థులకు సిర్సవాడకు చెందిన బాలీశ్వర్ విద్యాసామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం రమేశ్, ఉపాధ్యాయులు సైదులు, కార్తీక్, శిల్ప, పుణ్యవతి, విద్యార్థులు ఉన్నారు.

నేడు పార్లమెంట్ ఎన్నికల సమీక్షా సమావేశం

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 18 : నేడు పార్లమెంట్ ఎన్నికల సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి మంగళవారం ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంతటి గేటు వద్ద తేజ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం ఉదయం 10 గంటలకు పార్లమెంట్ ఎన్నికల సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ రాములు, బీజేపీ నాయకుడు భరత్‌ప్రసాద్, ఓబీసీ మోర్చా మాజీ జాతీయ కమీషన్ సభ్యుడు ఆచారి, జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావులతో పాటు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, మండలాల నుంచి బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

20న ఉద్యోగమేళా

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 18 : నాగర్‌కర్నూల్ జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో వరుణ్ మోటార్స్ హైదరాబాద్, విజయ బయో ఫర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 150 ఉద్యోగాల ఖాళీల భర్తికి ఉద్యోగమేళను ఈ నెల 20వ తేదిన గురువారం ఉదయం 10.30 గంటలకు నేషనల్ ఐటీఐ కళాశాలలో నిర్వహిస్తామని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి రాఘవేందర్‌సింగ్ ప్రకటనలో తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులకు నెలకు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు జీతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులకు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9701200819కి సంప్రదించాలని కోరారు.

సదరం స్లాట్‌బుకింగ్ నిరంతర ప్రక్రియ

వంగూరు, జూన్ 18 : దివ్యాంగుల గుర్తింపు కోసం జారీచేసే సదరం సర్టిఫికెట్ దరఖాస్తు కోసం మీ సేవా కేంద్రాల్లో చేసుకునే స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియగా ఇకనుంచి ఉంటుందని వైద్యఆరోగ్యశాఖ అధికారులు తెలిపినట్లు మండలంలోని తిప్పారెడ్డిపల్లికి చెందిన దివ్యాంగుల సంఘం జిల్లా నేత కోట్ల గౌతం మంగళవారం ప్రకటనలో తెలిపారు. మీ సేవా కేంద్రాల్లో ఎప్పుడైనా సదరం బుకింగ్ చేసుకోవచ్చన్నారు. దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్న విభాగంలో ఖాళీలు వున్న వెంటనే సెల్‌ఫోన్‌కు మెస్సేజ్ వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విస్తృతంగా ఎక్సైజ్ దాడులు

- 8 మందిపై కేసులు నమోదు
- 34లీటర్ల సారాస్వాధీనం, 1300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది

కల్వకుర్తి, జూన్ 18 : కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎక్సైజ్ పోలీసుల బృందం విస్తృతంగా దాడులు నిర్వహించారు. దాడుల్లో 1300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. 34లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎస్టీఎఫ్, డీటీఎఫ్, తెల్కపల్లి, అచ్చంపేట, కల్వకుర్తి ఎక్సైజ్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో వెల్ధండ మండలంలోని పల్లుతండా, చీన్యాతండా, మర్రిగుంతతండా, గాజులోని బావితండా, నెమలిగుండుతండా, పెరుమాలకుంటతండా, మండలంలోని తర్నికల్ తండాతో పాటు కల్వకుర్తి పట్టణంలో విస్తృతంగా దాడులు నిర్వహించినట్లు సీఐ చెప్పారు. సారాతయారీ కేంద్రాలపై దాడులు చేసి బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని, 34 లీటర్ల సారాస్వాధీనం చేసుకున్నాయని సీఐ వెల్లడించారు. మొత్తం 8మందిపై కేసులు నమోదు చేసి ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. సారా తయారు చేసినా. సరఫరా చేసినా, మాదకద్రవ్యాలు సరఫరా చేసినా కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐలు శారద, బిక్షారెడ్డి, రమణయ్య, ఎస్సైలు వివేక్, సతీష్, బాలరాజు, చిన్నరాములు, వెల్దండ సివిల్ ఎస్సైరవి, ఎక్సైజ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం చేస్తే ఊరుకోం..

మాట్లాడుతున్న సంఘం నాయకులు

తిమ్మాజిపేట, జూన్ 18 : కార్మికులకు ఆటంకం కలిగిస్తే ఊరుకునేది లేదని, రాజకీయ నాయకులు బంధువర్గాన్ని హమాలీలుగా నియమించుకునే ఆలోచన విరమించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మద్యం గోదాంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు రాజకీయ నాయకులు ఆటంకం కలిగిస్తే ఊరుకోమని హెచ్చరించారు. చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని చాలా కాలంగా రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మొట్టమొదట హమాలీ కార్మికులకు పనిభద్రత కల్పించలేకపోవడం ఆ పనికి తగిన ఫలితాలు రాకపోవడం అనేది చాలా విచారకరమైన విషయమన్నారు. దానికి తోడు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏండ్లు గడిచినా నేటికీ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నప్పటికీ స్వయం ఉపాధి కార్యక్రమాలు చేస్తున్న హమాలీ కార్మికులకు పనులకు రాజకీయ నాయకులు ఆటంకం కలిగిస్తూ ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. తిమ్మాజిపేట మద్యం గోదాంలో హమాలీలుగా పనిచేస్తున్న 71 మంది కార్మికులు తమ రెక్కలు ముక్కలు చేసుకుంటుంటే రాజకీయ నాయకులు తలదూర్చడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇంత చేతగాని పరిపాలన చేసినటువంటి రాజకీయ పార్టీల నాయకులు చేతగాని కార్మికుల మీద దాడులు చేయడంపై మండిపడ్డారు. సమావేశంలో కార్మిక నాయకులు జీవన్, రాజు, ఆంజనేయులు, మీదింటి రవి, కృష్ణ, శ్యామ్, జోగు శేఖర్ తదితరులు ఉన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

అచ్చంపేట రూరల్, జూన్ 18 : ఉమా మహేశ్వరాలయంలో జరుగు నిత్యాన్నదాన కార్యక్రమానికి మంగళవారం హైదరాబాద్‌కు చెందిన రుమాండ్ల నవ్యశ్రీ, నిఖిల్ దంపతుల కుటుంబసభ్యులు రూ.25,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు స్వామి వారిని దర్శించుకొని పూజల అనంతరం విరాళాన్ని ఆలయ చైర్మన్ సుధాకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనకు దరఖాస్తులు చేసుకోవాలి

అమ్రాబాద్, జూన్ 18 : ఆరునెలల కిందట ప్రజాపాలనకు చేసిన దరఖాస్తు అమలుకాని వారు మళ్లీ చేయాలని ఎంపీడీవో మోహన్‌లాల్ మంగళవారం తెలిపారు. గతంలో ఇచ్చిన దరఖాస్తులో కరెంటుబిల్లులు, గ్యాస్, మహిళలకు భరోసా వంటి వాటికి సరైన ధ్రువీకరణపత్రాలతో మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముగిసిన శ్రీ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు

- కనుల పండువగా చక్రస్నానం

నాగర్‌కర్నూల్, జూన్ 18 : శ్రీపురం శ్రీరంగనాయకస్వామి ఆలయంలో నాలుగురోజుల పాటు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయి. మంగళవారంతో ఉత్సవాలు చివరి ముగింపురోజు చక్రస్నానం కనుల పండువగా నిర్వహించారు. అంతకుముందు మహాపూర్ణాహుతి, ఆలయం ఆవరణలో ఉన్న చంద్రపుష్కరిణిలో చక్రస్నానం కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. చక్రస్నానం సందర్భంగా భక్తులు వేలాదిగా తరలివచ్చి కోనేరులోని పుణ్యస్నానాలు ఆచరించారు. గంగోత్రి, యమునోత్రి, అలకనంద తదితర నదుల నుంచి తీసుకొవచ్చిన పవిత్ర జలాలను కోనేరులో కలిపి చక్రస్నానం ఘట్టాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం పరవప దోత్సవం సప్తవరణాలు తదితర పూజలతో ఉత్సవాలు ముగిశాయి.

ఘనంగా వార్షికోత్సవం

లింగాల, జూన్ 18 : మండలంలోని కోమటికుంటలో గతేడాది నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో వేద పండితులు భక్తుల ఆధ్వర్యంలో హోమం, అభిషేకాలు, అర్చన చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆలయాన్ని గతేడాది రూ.58లక్షల విరాళాలు సేకరించి నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ దయానందం, కమలాకర్, స్వామి, కమిటీసభ్యులు ఆనందరావు, సుధాకర్‌రావు, శ్రీనివాసులు, చిన్నారెడ్డి, జంగయ్య, రాముడు, శివ, రామకృష్ణ, మల్లేశ్, మహిళలు పాల్గొన్నారు.

శ్రీపురంలో చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

బిజినేపల్లి, జూన్ 18 : మండలంలోని పోలేపల్లిలో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన మల్లేశ్(30) ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుటుంబసభ్యులు చూసే సరికి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి తల్లి రంగమ్మ ఉన్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బిజినేపల్లి, జూన్ 18 : చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని మంగనూర్‌లో మంగళవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగనూర్ కు చెందిన ఆంజనేయులుగౌడ్ (32) ఈ నెల 13న గ్రామంలో రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. తీవ్ర ంగా గాయపడిన ఆంజనేయులు హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కల్వకుర్తి రూరల్, జూన్ 18 : మండలంలోని మార్చాల గ్రామం సత్యసాయినగర్ సమీపంలో మంగళవారం తిరుపతి– సంద్యాలహైవే వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పోలె వెంకటయ్యకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊర్కొండ మండలం జకినాలపల్లికి చెందిన వెంకటయ్య కల్వకుర్తికి వచ్చి తిరిగి వెళ్తుండగా హైవేపైన పనిచేస్తున్న టిప్పర్ అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో బైక్‌పైన వస్తున్న వెంకటయ్య ఢీకొని గాయాలయ్యాయి. స్థానికులు కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

తాసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

వెల్దండ, జూన్ 18 : తాసీల్దార్ రవి కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఎల్ ఎచ